# విజయనగరం 'సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్' నూతన రూపం





రెవ.పాల్ సీర్ఘూ కి డాక్టరేట్ ఇస్తున్న ప్రొ॥శామ్ కుమార్ మరియు దొడ్డి దయాసాగర్

## సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్ పున:ప్రతిష్ఠోత్సవము & ఉజ్జీవ మహాసభల

**చిత్రమాలికలు**



రెవ.ఎం.జోసఫ్ ప్రకాశ్



'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్



రెవ.జెస్సీ రత్న కుమార్

## సౌత్ ఇండియా బాప్టిస్ట్ కన్వెన్షన్‌లో



సౌత్ ఇండియా బాప్టిస్ట్ అలియన్ ప్రెసిడెంట్ రెవ. ఆశిష్ (కేరళ రాష్ట్రం)



'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్




మాట్లాడుతున్న శ్రీమతి ఆశా జాన్

## సువార్త సభలో



ఉజ్జీవ సభలకు హాజరైన నాయకులు, కాపర్లు మరియు విశ్వాసులు





'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్

# ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్ 68 వ, మరియు నూతన ఆలయ రెండవ వార్షికోత్సవము



రెవ.ఐ.ఎస్.బెన్‌హర్‌బాబు





రెవ.ఎం.పి.సాలొమోన్ రాజు






కంచరపాలెం, విశాఖపట్నం : స్థానిక 'ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్' 68వ మరియు నూతన మందిర 2వ, వార్షికోత్సవము సంఘస్తులు ఘనంగా జరుపుకున్నారు. సంఘ సెక్రటరీ రెవ.ఎం.పి.సొలొమోన్ రాజు కార్యక్రమాన్నంతటిని ఓ క్రమంలో నడిపారు. రెవ.ఐ.ఎస్.బెన్‌హర్ బాబు( నెల్లూరు) వాక్య సందేశాన్ని అందించారు. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో సంఘస్తులతోబాటు స్థానికులెందరో పాల్గొని దేవున్ని స్తుతించారు. అందరికి సంఘస్తులు విందు ఏర్పాటు చేసారు. సంఘ కాపరి రెవ.డేవిడ్ విక్టర్ ప్రార్థనలతో సంఘాన్ని బలపరిచారు. కార్యక్రమాలన్నీ దిగ్విజయంగా జరిగినందున సంఘపెద్దలతోబాటు విశ్వాసులూ దేవునికి కృతజ్ఞతలు చెల్లించారు.

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెను - 1 తిమోతి 1:15

## లోకరక్షకుని సువార్త మహాసభలు

**25,26,27 డిశంబర్ 2016**

ఆది,సోమ,మంగళవారములలో సా॥ 5:30గం॥ల నుండి



దైవవర్తమానికులు : **బిషప్ ఎం.ఎ.పాల్** గారు
క్రైస్ట్ చర్చ్, విశాఖపట్నం.

స్థలం : జివియంసి కళ్యాణ మండపం, బాలాజీనగర్ బస్టాప్ ఎదురుగా **ఆరిలోవ**, విశాఖపట్నం.

అందరూ ఆహ్వానితులే



దైవవర్తమానికులు: **బ్రదర్ ఉపేందర్** గారు
విక్టర్ బైబిల్ మినిస్ట్రీ, హైద్రాబాద్.

ప్రేమతో ఆహ్వానించువారు :
యేసుక్రీస్తు ప్రార్థనా మందిరం సంఘసభ్యులు, డోర్.నెం. 13-1540/1, బాలాజీ నగర్ బస్టాప్, ఆరిలోవ, విశాఖ - 40. సెల్ : 9059079267, 9346960601, 8520946959

**దొంగ డిగ్రీలు అమ్ముతున్నారు జాగ్రత్త!**
రెవ.డాక్టర్ ఎ.బి.జోసఫ్ కిశోర్
వివరాలు తదుపరి 'క్రైస్తవనాడు'లో

- బైబిలు కాలేజీల్లో ఇస్తున్న డిగ్రీలు, డాక్టరేట్లు ఎంతవరకు ఉపయోగం?!
- తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖులుగా గుర్తింపబడుతున్న ఎందరికో ఓ కాలేజీవారు డాక్టరేట్లు ఇచ్చారా?
- అసలు బైబిల్ కాలేజీలు ఇస్తున్న డిగ్రీలకు విలువుంటుందా? ఉంటే అవి ఎలాంటి కాలేజీలై ఉండాలి? తదితర విషయాలపై సంచలనాత్మక వివరణలు తదుపరి 'క్రైస్తవనాడు'లో.

Living Word Theological College

"Living Word Theological College seeks to train and develop passionate servants of Jesus Christ to accomplish the Great Commission"
- Bishop Dhanraj Kota, Chairman, LWT College.



LIVING WORD
Theological College
Netajinagar, Sainikpuri, Kapra, Hyderabad

Offers
Bachelor of Theology
2 Years Residential Course

Qualifications
Born Again & Inter Pass

Contact for
Application & Prospectus:

# 101, YMCA Complex,
Sarojini Devi Road,
Secunderabad - 500 003
Ph : 040 27804433
njmoffice@gmail.com

Director : Rev.Dr.Dhanraj Kota
9849272313

PARTNERING WITH YOU
IN PURSUING YOUR CALL

హైద్రాబాద్

# ఆదరణ పండుగ

సంగారెడ్డి, తెలంగాణ : జీసస్ కంఫర్ట్ చర్చ్ ఆధ్వర్యంలో సంగారెడ్డి రెవెన్యూ కాలనీలో సభలు జరిగాయి. ఆ సభల్లో రెవ.డా.జాయ్ చెరియన్ ముఖ్యసందేశాన్ని అందించగా రెవ.సుధాకర్ మొండితోక, గంటెల ప్రకాశ్ తదితరులు వాక్యాన్ని అందించారు. పాల్గొన్నవారందరికి విందు ఏర్పాటు చేసారు. ఉదయ, సాయంత్రాలలో జరిగిన సభల్లో స్థానికులు, పరిసర ప్రాంత కాపర్లు పాల్గొన్నారు. సంఘ స్థాపకులు రెవ.అబ్రహాము కుటుంబీకులు సాక్ష్యంతోబాటు వాక్యాన్నీ అందించారు. ఈ సభలు డా.జాయ్ చెరియన్ మాట్లాడుతూ అనేక విషయాలను బలంగా ప్రకటించారు. ఆ యా వివరాలు పూర్తిగా తదుపరి సంచికలో ఇవ్వగలం.




మాట్లాడుతున్న రెవ.డా.జాయ్ చెరియన్





Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.